# పాపం జయశ్రీ!

## సువర్ణ కన్నన్

సాయంత్రం నాలుగున్నర దాటుతోంది. కాలేజ్ రోడ్డంతా సందడిగా, అగ్రశ్రేణి తారలతో భారీఎత్తున నిర్మించిన కొత్త సినిమా రిలీజయిన మొదటిరోజు, మొదటి ఆట టైములో ఉన్నటు కిటకిటలాడిపోతోంది.

ఇటు ఉమెన్స్ కాలేజ్, అటు జెంట్స్ కాలేజీ పక్కపక్కనే ఉండటంమూలాన వాతావరణం చాలా సరదాగా ఉంది.

జట్లుజట్లుగా కిలకిలారావాలతో హంసగమనల్లా నడుస్తున్న అమ్మాయిలూ, వాళ్ళని దొంగచూపుల్తోనూ, కొంటెచూపులతోనూ చూస్తూ కొందర్ని కలవరపెడుతూ, కొందర్ని అల్లరిపెడుతూ అనుసరిస్తున్నట్టు నడుస్తున్న అబ్బాయిలూ, అనటానికి చిన్నవారే అయినా "మేం లెక్చరర్స్" అనే ఒక విధమైన పెద్దరికం తెచ్చిపెట్టుకుని హుందాగా నడుస్తున్న ఉమెన్స్ కాలేజి లెక్చరర్లు, "కొంపకి ఎప్పుడుచేరగదానూ" అని ఇంటివద్ద సిద్ధంగా ఉండే ట్యూషన్ బేచ్ కోసం చకచకా అడుగులేసే కాలేజీ లెక్చరర్లు, రోడ్డంతా ఆక్రమించేశారు

ఆ రష్‌లో పరధ్యానంగా నడుస్తున్న రాంబాబు చెయ్యి పొరపాటున, పక్కగా గలగల మాట్లాడుతూ పెద్ద బృందంతోవస్తున్న జయశ్రీ కొంగుకి తగిలింది. అతను ఉలిక్కపడి వెంటనే ఆ అమ్మాయికి "సారీ" చెప్పేశాడు. అయినా,

"ఏంమిస్టర్! కళ్ళు కనిపించటంలేదూ?" అంది కళ్ళలోంచి నిప్పులు కురిపిస్తూ.

"సారీ మేడమ్! నేను చూడలేదు!"

"అవును! ఎందుకు చూస్తావ్! ఒళ్ళు తెలుస్తుంటేగదూ! కళ్ళు కనిపించడానికి. కల్చర్‌లెస్ బ్రూట్!...." ఇంకా ఏదో అనబోతూంటే రాంబాబు ఫ్రెండ్ మురళి కల్పించుకుని.

"ఏమిటండీ 'కల్చర్, గిల్చర్' అంటూ పెద్దపదాలు వాడేస్తున్నారు. అసలు దానికర్థం మీకు తెలుసా? ఇంత రష్‌లో పొరపాటున కాస్త చెయ్యి తగిలిందట! దానికింత హంగామా!" అంటూ నాలుగూ దులిపేశాడు.

నిర్ఘాంతపోయిన జయశ్రీ "ఎంత పొగరు? నన్నే అంతమాటలంటావ్? చూస్తా" హూంకరిస్తూ వెళ్ళిపోయింది.

"పోవమ్మా! చాతనైంది చేసుకో" అన్నాడు బింకంగా. కానీ మనసులో మాత్రం కాస్త భయపడ్డాడు. కారణం—

జయశ్రీ తండ్రి సామాన్యుడేఅయినా ఆమె అక్కని ప్రేమించి పెళ్ళిచేసుకున్న బావ మాత్రం ఓపెద్ద ఆఫీసరూ. అతని చేతిలోని అధికారం. అతనికేమోగానీ మామగారికీ, మరదలు జయశ్రీకి మాత్రం చాలా, చాలా ఉపయోగపడుతుంది.

ఇంతకుముందు ఓసారి కాలేజీలో అకారణంగా కురుక్షేత్రంలాంటిది సృష్టించి చాలా మందిని హడలుగొట్టింది. లెక్చరర్లకీ, ప్రిన్సిపాల్‌కీకూడా ఈవిడో సమస్యఅయి కూర్చుంది

కాలేజీలు అవడానికి విడివిడివేగానీ ఒకే కాలేజీ అనిపిస్తాయి. మేనేజిమెంటుకూడా ఒకరిదే.

జయశ్రీని గురించి ఎరిగినవారు సాధారణంగా ఆవిడజోలికిపోరు. ఆధైర్యంతో ఆమె మరీ బరితెగించినట్టు తిరుగుతూ, పదిమంది ఫ్రెండ్స్‌ని వెంటేసుకుని తిరుగుతూ, మొగపిల్లల్ని కామెంట్ చెయ్యడం, వాటికి పేర్లు పెటడంలాంటివి ధారాళంగా సాగిస్తోంది.

ఇన్నాళ్ళకి అకారణంగా మురళి ఈ ఉచ్చులో చిక్కుకున్నాడు.

మర్నాడు ఉదయం కాలేజీకి రాగానే రాంబాబుకీ, మురళికీ కూడ శ్రీముఖాలందాయి ప్రిన్సిపాల్ దగ్గర్నుంచి. అనుకున్నదే అయినా కాస్త బిత్తరపోయి ప్రిన్సిపాల్ రూమ్‌కేసి నడిచారు. వారి స్నేహితులుకూడవారికి సపోర్ట్‌గా అనుసరించారు

ఇద్దరూ ప్రిన్సిపాల్ రూంలోకెళ్ళారు. అక్కడ ఒకపక్కగా జయశ్రీ, వాళ్ళ బావ, మరోప్రక్క ప్రిన్సిపాల్ కూర్చునిఉన్నారు.

మురళి, రాంబాబు ప్రిన్సిపల్‌కి విష్ చేశారు,

"హుం.... ఏమిటీ...... నువ్వీ అమ్మాయి కొంగుపట్టిలాగావట? దీనికి నీ సంజాయిషీ ఏమిటి?" హూంకరిస్తూ అడిగాడు ప్రిన్సిపాల్.

"నో సర్! పొరపాటున నాచెయ్యి ఈవిడ కొంగుకి తగిలినమాట నిజమేగానీ, కావాలని ఇలాచెయ్యలేదు సర్! అందుకు వెంటనే క్షమార్పణ చెప్పుకున్నానుకూడ" వినయంగా అన్నాడు రాంబాబు.


"కాదు సర్! అంతా అబద్ధం! కావాలనే లాగాడు. అదేమంటే, ఇదిగో........ఇతను రంగంలోకొచ్చి,

"మీకు కల్చర్ లేదు. దానికర్థమే తెలియదు" అంటూ ఇష్టమొచ్చినటు మాట్లాడాడు. ఇద్దరూ కలిసి చాలా వాగారు సర్! కావాలంటే మా ఫ్రెండ్స్ నడగండి" రానికన్నీరు తుడుచుకుంటూ అంది జయశ్రీ

"ఆహా.... నేనూతెస్తాను ఫ్రెండ్స్‌ని." అని, ఆవిడే ముందు కల్చర్‌లేదా అంది. అప్పుడే "దానికర్థం తెలుసా" అని నేనన్నాను. అయినా ఇంత చిన్నదానికి ఇంతరాద్ధాంతంచేసి

---

**అతను మాత్రం ఒక్కసారీ ఈ పిల్లకేసి చూడనైనా చూళ్ళేదు అతను వినాలని ఒకటి రెండుసార్లు స్నేహితులతో గట్టిగా మాట్లాడిందికూడా! ఊహుఁ! అతగాడు తిరిగైనా చూడలేదు. హఠాత్తుగా ఒక విషయం గుర్తొచ్చింది జయశ్రీకి-అతను తన కేసి చూడ్డానికి భయపడుతున్నాడేమో!**



బ్రూట్, గీట్ అంటే ఎవరువడతారుసార్ !" కొంచెం దూకుడుగా అన్నాడు. మురళి ఆ ఆఫీవర్ కేసిచూస్తూ.

"షటప్! ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా ?" నిప్పులు కురిపిస్తూ అన్నాడాయన.

"ఓ.... తెలియకేం ? ప్రతిచిన్న విషయానికీ మరదల్ని వెంటేసుకుని యుద్ధానికి సన్నద్ధమయ్యే ఓ ఆఫీసర్ బావగారితో !" అంతకన్న కచ్చగా అన్నాడు మురళి ఓర్పునశించి.

బయటనిల్చున్న మిత్రులు ఫక్కుమన్నారు. జయశ్రీ ముఖం అమావాస్య చంద్రుడుగానూ, ఆఫీసర్ ముఖం కందగడ్డలాగానూ మారిపోయాయ్.

"వాటీజ్ దిస్ నాన్సెన్స్ ! ప్రిన్సిపల్‌గారూ, మీ ఎదురుగా ఓ స్టూడెంట్ ఇంత కేర్‌లెస్‌గా మాట్లాడుతుంటే మీరేం మందలించలేరా ?" అరిచినట్టే అడిగాడా ఆఫీసర్.

"సారీ ! పూర్తిగా వినండి !.... కుర్రాళ్ళు ఉడుకురక్తం.... మంచిగాచెప్తే...." నసిగాడు ప్రిన్సిపల్.

"నో ! అలాకాదు ! ఇప్పుడు వీళ్ళిద్దరూ మా జయకి క్షమార్పణచెప్పాలి!" నిక్కచ్చిగా అన్నాడు.

"చెప్పం !" ఇద్దరూ అరిచారు.

"హూఁ ఐవిల్‌సీ....!" అని హూంకరించి "రా జయా !" అంటూ మరదల్ని తీసుకుని నిష్క్రమించాడు ఆఫీసర్ బావగారు.

బైట గోలగా స్టూడెంట్స్, "జయా డౌన్! డౌన్! ఆఫీసర్‌బావా డౌన్! డౌన్ !" అంటూ కలు పెడుతున్నారు

ఫలితంగా ఆరోజు దాదాపు ముప్ఫయి మంది విద్యార్థులు పోలీస్‌స్టేషన్ దర్శించి వచ్చారు. తరువాత ఓవారందాకా మామూలు స్థితికి రాలేకపోయారు అవమానంతో

అంతే ! ఆరోజునించీ జయశ్రీ దోవన నడుస్తుంటే దూరంగాతొలగిపోవటం మొదలు పెట్టారు. "ఎందుకొచ్చిన గొడవరా బాబూ !" అనుకున్న యువకులు.

పరీక్షలు, శలవులుకూడా అయిపోయాయ్ మళ్ళీ కాలేజెస్ ఓపెన్ చేశారు.

ఫైనల్ బి ఎ లోకివచ్చిన జయశ్రీకి లోకమంతా రంగులవలయంలా, యావత్ ప్రపంచం

తనకి ద్రోహం అన్నట్టు కనిపించింది. మకుటంలేని మహారాణిలా గడిపేస్తోందికాలం.

కాలేజ్‌లో ఎవర్ని ఎలా ఏడిపించింది, ఎవరికి ఏ పేరు పెట్టింది అంతా వర్ణించిచెప్తుంటే అక్కా, బావ పడీపడీ నవ్వేవారు. అదేమని తండ్రి వారించేవాడుకాదు. తల్లి వారించినా ఫలితం ఉండేదికాదు.

ఆరోజు హుందాగా క్లాస్‌కెడుతున్న జయశ్రీ హటాత్తుగా తలఎత్తి చూసింది. రాంబాబూ, మురళీ తదితరులేకాక మరో హీరోలాంటి కుర్రాడు వాళ్ళ క్లాస్‌ముందునుంచి ఏదో నవ్వుకుంటూ సాగిపోతున్నారు.

జయశ్రీకి ఒళ్ళంతా కారం రాసినట్టయింది. "ఎవరీ కొత్త ఫిగర్?" పక్కనున్న ఫ్రెండ్ నడిగింది.

"తెలియదు పోస్టుగ్రాడ్యుయేషన్ చేస్తున్నాడు. కొత్తగా వచ్చాడు" తనకి తెలిసిన వివరాలు ఉత్సాహంగా చెప్పిందాపిల్ల

"ఓ ఐసీ!" సాలోచనగా చూస్తూండిపోయింది జయశ్రీ.

మర్నాటినుంచి అతన్ని బాగా వాచ్ చెయ్యడం మొదలుపెట్టింది. అతను గలగలా నవ్వుతూ అందరితోనూ ఎంతో సరదాగా మాట్లాడుతూ చాలయాక్టివ్‌గా నీట్‌గా అందమైన బట్టల్లో మరీ అందమైన క్రాఫ్‌తో చూడటానికి చాల చాల అందంగా ఉన్నాడు. డైరెక్టుగా కాకపోయినా దొంగచూపులతో అతన్ని గమనిస్తూనే ఉంది జయశ్రీ.

అతనుమాత్రం ఒక్కసారీ ఈ పిల్లకేసి చూడనైనా చూళ్ళేదు అతను వినాలని ఒకటి రెండుసార్లు స్నేహితులతో గట్టిగా మాట్లాడిందికూడా. ఉహూఁ! అతగాడు తిరిగైనా చూడలేదు.

హఠాత్తుగా ఒక విషయం గుర్తొచ్చింది జయశ్రీకి. అతను తనకేసి చూడానికి భయపడుతున్నాడేమో అని. "నిజం! ఆ మురళీ వాళ్ళు చెప్పి ఉంటారు తనగురించి. అందుకే తనకేసిచూడ్డానికి హడిలిపోతున్నాడు" గర్వంగా నవ్వుకుంది.

ఒకరోజు సాయంత్రం లాస్టవర్ లేకపోతే అలా తిరుగుతున్న జయశ్రీ అక్కడకనిపించిన సీన్‌చూసి ఆశ్చర్యపోయింది

తన క్లాస్‌మేట్ అనూజ, మురళీ బృందం ఆ కొత్త హీరో అంతాకలిసి అక్కడో చెట్టు కిందనిల్చుని సరదాగా నవ్వుకుంటూ మాట్లాడుకుంటున్నారు.

అసలు అనూజ ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడదు "తను అందంగా ఉంటుందని గర్వం!" అనుకుంటుంది జయశ్రీ. కానీ ఆమెకి జయశ్రీ ప్రవర్తన నచ్చక ఆమె జోలికేపోదు.

అంత మితభాషి, పేద బడిపంతులు కూతురు అయిన అనూజకి వీళ్ళతో ఇంతచను వెక్కడిదబ్బా అనుకుంటూనే

"హలో!" అనేసింది అప్రయత్నంగా

ఎప్పుడూ తనకేసైనా చూడని జయశ్రీ ఇంతనవ్వు ముఖానికిపులుముకుని మరీ పలకరించేసరికి ముందుతెల్లబోయి కారణంగ్రహించి ఫక్కున నవ్వింది అనూజ 'హలో!' అంటూ

"ఏమిటి ఇక్కడ నిల్చున్నారు?" చిరునవ్వుతో అడిగింది జయశ్రీ.

"అహఁ.....మావాళ్ళు ఆదివారం బీచ్-వెడదామంటున్నారు. మా ప్రభుకి సముద్రమంటే చచ్చేఇష్టం!

ఓ! సారీ! ఇతన్ని పరిచయం చెయ్యలేదు కదూ, ఇతను ప్రభాకర్! మా అత్తకొడుకు. ఇక్కడ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేస్తున్నాడు. ప్రస్తుతం మాఇంట్లోనేఉన్నాడు. ఈమె జయశ్రీ నా క్లాస్‌మేట్" ఒకర్నొకరికి పరిచయంచేసింది అనూజ.

నమస్కార ప్రతినమస్కారాలయ్యాక కాస్సేపుమాట్లాడి వెళ్ళిపోయింది జయశ్రీ. ఆమె మనసంతా చిరాగ్గావుంది. ఆ హీరో మురళీ, రాంబాబులతో తిరగడమే ఆమెకి నచ్చకపోతే ఈ అనూజకూడ బావైకూర్చున్నాడు.

"ఓపట్టుపడదాం" అనుకుని సమయం కోసం ఎదురుచూస్తోంది.

ఆరోజు జోరున వర్షంకురిసి వెలిసింది. జయశ్రీ తన మిత్రబృందంతో మాట్లాడుతూ రోడ్డుకిపక్కగా నిల్చుంది.

కనుమూసి తెరచినంతసేపట్లో జయశ్రీ కట్టుకున్న మల్లెపూవులాంటి తెల్లని చీరనిండా బురదతో ఓ మాంచి మాడరన్ ఆర్ట్‌వేసి దూసుకుపోయిందో కారు.

ఆ షాక్‌నించి తేరుకునేసరికి ఆ కారు కనుచూపుమేరలో లేదుగానీ చీర, జాకెట్ నిండా బురదమరకలు, చేతులు, ముఖంనిండా అవే తుంపర్లు ఎదురుగా ప్రభు బృందం ముసిముసినవ్వులు కనిపించేసరికి జయశ్రీకి ఎక్కడలేని దుఃఖం ముంచుకొచ్చింది. అవమానభారంతో హూంకరిస్తూ ఇంటికెళ్ళిపోయింది.

మర్నాడు మామూలుగా ప్రభు తదితరులకి పిలుపువచ్చింది.

---




## దుమ్ము నెంబర్

ఆవేళ టేబుల్ క్లీన్‌గా తుడిచింది రాజీ ఆ తర్వాత రావు అలావచ్చాడు. టేబుల్ చూశాడు "ఈ టేబుల్‌మీద అంగుళం మందాన దుమ్ముండేది ఏం చేశావ్? తుడిచేశావా? దానిమీద ఓ ముఖ్యమైన వ్యక్తి టెలిఫోన్ నెంబర్ రాశాను. అయ్యో.... ఇప్పుడెలా?" బాధపడ్డాడు రావు

-కె. లత (కొవ్వూరు)

---

దిగు —ఎ వి ఎమ్





## నచ్చలేదు

సినీతార సుప్రియకి లిప్‌స్టిక్‌లువాడే అల వాటు ఎక్కువ

ఒనారి ఫాల్ లిప్‌స్టిక్ కంపెనీ నుంచి ఒకాయన వచ్చాడు

"మీరు మా కంపెనీ ప్రకటనలకు మోడల్‌గా వుండాలి" అన్నాడు

"మీ లిప్‌స్టిక్‌లు నాకు నచ్చలేదండీ అవి అంత రుచిగా లేవు" తక్షణ జవాబి చ్చింది సినీతార సుప్రియ

—కె. సత్యమూర్తి (తిలవరం)

సరాసరి దర్జాగా వెళ్ళిన ప్రభు అక్కడ జయశ్రీనిచూసి అదోలా నవ్వి ప్రిన్సిపాల్‌కి విష్ చేశాడు.

"ఏం ప్రభాకర్! ఏమిటి ఈమెనిచూసి నవ్వావట?"

"అవును సర్!"

"వ్వాట్?" నిర్ఘాంతపోయిన ప్రిన్సిపాల్ అరిచారు జయశ్రీ బిగుసుకుపోయింది.

"నిజమే సర్! నవ్వాను" రిపీట్ చేశాడు ప్రభు.

"వాట్ నాన్సెన్స్ ఆర్ యు టాకింగ్?"

"అదేనండీ! ఆవిణ్ణిచూసి నవ్వానంటు న్నాను" అతి వినయంగా అన్నాడు ప్రభు.

"అదే—ఎందుకు నవ్వావు? అంటున్నాను"

"బావుంది! ఇన్ని చెప్పినావిడ ఎందుకు నవ్వానో చెప్పలేదా?" ఖంగుతిన్న ప్రిన్సిపల్,

"ఆఁ....ఆదే నిన్ను చెప్పమంటున్నాను" గర్జించాడు.

"ఆఁ....ఏముంది సర్! జయశ్రీగారుఅలా రోడ్డుమీద ప్రక్కగా నిల్చున్నారా, ఆ పక్కనే ఓ నీళ్ళగుంట ఉంది సర్! ఈలోగా ఓ ఫియట్ యమస్పీడ్‌గా వచ్చింది సర్! అబ్బ భలే స్పీడ్ లెండి. ఆఁ....వచ్చిందా, అది అలా గుంట మీదుగా రెండు చక్రాలు ముంచేసి పోయింది. వెంటనే జయశ్రీగారిమీద....ఇంకా కొందరి మీద కూడాలెండి. ఫౌన్‌టెన్‌లా బురద నీటిని కొట్టి....భలే మాడరన్ ఆర్ట్ లెండి! హి.... హి...." నవ్వుతున్న ప్రభుని ఒక్క గదుము గదిమాడు ప్రిన్సిపల్.

"ఇంక ఆపు! ఎందుకంత నవ్వు? ఓ ఆడ పిల్లని చూసి అలా నవ్వడానికి సిగ్గులేదా? అదే నీ చెల్లెలిమీదపడి నీలాగే ఆమెనిచూసి ఎవరైనా నవ్వితే నీకెలా ఉంటుంది?" అని

"సారీసర్! అలా నా చెల్లెలిమీదే పడటం జరిగితే వెంటనే ఇంటికెళ్ళి బట్టలు మార్చుకుని వస్తుంది. అంతేగానీ దీనికింత హంగామాచేసి మీదాకా రానివ్వదు!

ఒక్కొక్కసారి అనుకోకుండా నవ్వు వచ్చేస్తుంది. అంతదాకా ఎందుకు, మొన్న ఫిజిక్స్‌సర్ కాలుజారిపడితే స్టూడెంట్స్‌అయన్ని లేవదీసి సేవలుచేస్తుంటే మీరు మీ రూమ్ గుమ్మంలో నిల్చుని ముసిముసిగా నవ్వలేదూ? అది మీ తప్పుకాదు సర్. ఒక్కోసారి అలా నవ్వేసి తరువాత బాధపడతాం. అయామ్ సారీ సర్!

నవ్వి నందుక్కాదు, మిమ్మల్ని కామెంట్ చేసినందుకు. ఇంక వెళ్ళనా?" అన్న ప్రభు మాటలకి అయోమయావస్థలో ఉన్న ప్రిన్సిపల్ "ఎస్ యు కెన్ గో!" అనేసి ఆ తరువాత ఉన్న నాలుగు వరకలజుట్టు ఊడి వచ్చేలా పీక్కున్నాడు. ఆయన స్థితి చూసిన జయశ్రీ కూడ నిర్ఘాంతపోయింది.

"విన్నావుగా తల్లీ! ఇంకి నీ ఇష్టం ఏం చేస్తావో. ఏం తప్పని అతన్ని దండించను? అదీ మీ బావగారు ఫోన్‌చేస్తే పిల్చి అడిగాను. అయినా ఇంత చిన్న విషయాల్ని కొండంతలు చేసి సోద్యం చూస్తే నీకే మంచిదికాదు!" ఓర్పు నశించిన ప్రిన్సిపల్ చేతులెత్తేశాడు.

జయశ్రీ ముఖం కుండ పెంకయింది. ఆగ్రహావేశాలతో బుసలు కొడుతూ నిష్క్రమించింది వెనుకనుంచి వచ్చిన కామెంట్స్ అగ్నిలో ఆజ్యం పోసినట్లు ఆమెనింకా రెచ్చ గొట్టాయి

"బావ కేంప్ కెళ్ళారుగానీ లేకపోతే వీళ్ళ అంతు తేల్చేదాన్ని. అక్కడికీ బావకి ఫోన్ చేసి చెప్పింది అందుకే ఆయన ప్రిన్సిపల్‌కి ఫోన్‌చేసి చెప్పాడు. దాని పర్యవసానమే ఈ




నూతన యవ్వనం పొందండి సంతానవంతులుకండి!

చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి!

హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత. శీఘ్రస్ఖలనము అంగము చిన్నదగుట అనసరకాలమందు అసంతృప్తి. సంతానము లేక పోవుట సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారం భీమవరం షణ్ముఖ లాడ్జినందు ఉ. 8 నుండి సా. 6-30 వరకుక్యాంపు కలదు

డా. డి. మార్కండేయులు ఆయుర్వేదభిషక్

సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు పార్కురోడ్, గుడివాడ 521301. ఫోన్సు: 522, 540

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో

ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు:__________

విలాసము:__________

__________PIN__________




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ -రాయపేట, మద్రాసు-14-

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ —సికిందరాబాద్

గొడవ! అయినా అతనికెంత ధయిర్యం! ఏమైనా వాణ్ణి ఓ చూపు చూడాలి. బావ రేపు గానీ రారు. ఆయనెవరో కొత్తకలెక్టర్ వస్తాట్ట. ఆయన గారిని తగురీతిని ఆహ్వానించాలట!" అనుకుంటూ ఆ రాత్రంతా నిద్రలేకుండానే గడిపింది జయశ్రీ.

మర్నాడు ఆఫీసర్ గారు. దిగారు విషయం విని నిప్పులేకుండానే మండి పడ్డారు. హూటా హూటిని కాలేజీ కెళ్ళి ఇంత డిసిప్లిన్ లేదేమని ప్రిన్స్‌పాల్‌ని నిలేశారు.

అన్నీ ఓపిగ్గా విన్న ప్రిన్సిపాల్ ఓ చిన్న లెక్చర్ ఇచ్చారు. కాస్త మరదల్ని అదుపులో పెట్టుకోమని కూడ చెప్పారు. ముఖానికి పట్టిన చెమట తుడుచుకోడానికి ఓ చిన్న టవలిచ్చి తేరుకోడానికి కాసిని చల్లని నీళ్ళిచ్చి పంపేశారు.

బావగారి రాకకోసం ఆతృతగా ఎదురు చూస్తున్న జయశ్రీ ఆయన వాలకం చూసి నిర్ఘాంతపోయింది. అతని ముఖం చాల అప్రసన్నంగా ఉంది.

అది ప్రభుమీద కోపంగా కాక జయశ్రీని చిరాగ్గా చూస్తున్నట్టు తోచి బిత్తరపోయి, తేరుకుని, "బావా! ఏమన్నాడు?" అంది ధైర్యం చేసి.

"చాల్లే జయా! నీ ఆగడం రోజు రోజుకీ మితిమీరి పోతూంది ఎవడో కారు రాష్‌గా నడిపితే, రోడ్డుమీఁది బురద నీ మీద పడితే ఆ తప్పు ప్రభుదా? అయినా కాలేజీకి సరాసరి వెళ్ళిరాక నడివీధిలో ఆ కబుర్లేమిటి? అసలు నువ్వెళ్ళేది చదువుకోవడానికా లేక రోజుకో తగూ తేవడానికా?" చిటచిట లాడుతూ అడుగుతున్న అతన్ని చూసి అక్కచెల్లెళ్ళిద్దరూ తెల్లబోయారు.

తననెంతో అభిమానించి వెనకేసుకొచ్చే బావగారు ఈ రోజు ఇంత పరుషంగా మాట్లాడే సరికి జయశ్రీకి పిడుగుపాటే అయింది.

అక్కగారే తేరుకుని "ఏమిటండీ మీరు పరుసలు? అదేమందని అలా మండిపడతారు? అయినా ఆ ప్రభో. గిభో....వాడికంత పొగరేమిటి...." ఇంకా మాట్లాడబోతున్న ఆమె చెంప చెళ్ళుమంది.

చెంపమీద చెయ్యి పెట్టుకుని అలా నిలువు గుడ్లేసుకుని చూస్తున్న భార్యని, బిక్కచచ్చిపోయి, "ఇది కలా, నిజమా" అన్నట్టు చూస్తున్న మగదల్నీ ఉద్దేశించి అన్నాడు ఆఫీసర్ బావగారు.

"నోరు ముయ్యండి! మరోసారి ఇలాంటి కంప్లయింట్ విన్నానంటే నేను మనిషినికాను. అంతేకాదు....దగ్గరగా ఉండాలని ఒకే ఇంట్లో రెండు కాపురాలుగా ఉంటున్నామే....మర్నాడే ఇల్లు మార్చేస్తాను. ఇప్పటికే ఈవిడగారి ధర్మమా అని నాకు చాలా మంచి పేరొచ్చింది.

ఆ ప్రభు....ఆ ప్రభు ఎవరనుకుంటున్నారు? పేద బిడువంతుల కూతురైన అనూజ బావ మాత్రమే కాదు. నేను పనిచేసే ఆఫీసుకు పెద్ద, కోటీశ్వరుడు. ఈ జిల్లా అధికారిఅయిన కలెక్టర్ గారి ఏకైక కుమారుడు. అంతేకాదు. ఓ పెద్ద మంత్రిగారి మనవడు. ఈ సంగతి చెప్పుకు తిరిగే మనిషికాదు కనుక చాలా మందికి ఈ విషయం తెలియదు.

ఇతని తండ్రిని ఆహ్వానించడానికే నిన్నా మొన్నా మేము తిరిగింది. ఇతనితోనైనా మంచిగా ఉండక ఈ మహాతల్లి నా ప్రాణం మీదికి తెచ్చింది. మండిపడుతూ అంటున్న ఆఫీసర్ గార్ని చూస్తూ శిలా ప్రతిమల్లా నిల్చుండిపోయారు అక్కచెల్లెళ్ళు. చెల్లెలి ఆట కట్టయింది. పాపం! జయశ్రీ! ✱


polydor polydor polydor polydor

1980 సంవత్సరపు హిట్ పాటలు

మ్యూజిక్ ఇండియా లిమిటెడ్

సమర్పించు

సంచలనం కల్గించిన మన్‌మోహన్ దేశాయ్

'నసీబ్'

సంగీత చిత్రంలో ఆరు సూపర్ హిట్ పాటల రికార్డు! అమ్మకానికి సిద్ధంగావుంది.

లభించు చోటు:

రిథమ్ సెంటర్
తాజ్‌మహల్ హోటల్ ఎదుట,
అబిడ్ రోడ్, హైదరాబాదు
ఫోను: 37257

కర్నాటక మ్యూజిక్ హౌస్
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు
ఫోను: 74126

(B.A.P.)